# నీకోసం

## శివల జగన్నాథరావు

నువ్వీటు రా, కుముదా! వస్తావా? రావా?

గట్టిగా, అరచినట్టే అన్నది మృణాళిని ఆవిడ కళ్ళు ఎర్రగా అయినాయి ముఖం అంతా జేవురించింది ఒక నిమిషం అలాగే కూతురిని తదేకంగా చూచి, గబగబా వచ్చి, కుముదా! నా మాట వినమ్మా! మంచి దానవు కదూ? చూడు! నువ్వలా మొండి కేయడం మంచిది కాదు! అని చెప్పింది, గొంతుని సాధ్యమైనంత సౌమ్యంగా పలికించుతూ

కుముద తల్లి కేసి చూసింది

'అమ్మా! అట్లా ఎందుకే అరుస్తావు? అన్నది కోపంతో

నేను అరిచేనా? వుత్తనే పనిపాటూ లేకుండా అరుస్తున్నానటే? ఎంత పొగరే నీకు? నా మాటంటే అస్సలు లక్ష్యం లేకుండా పోయిందేమిటి నీకు?'

నుదుట చేత్తో కొట్టుకుంది మృణాళిని.

నువ్వీటు వస్తావా? రావా?

రానూ! రానూ! రాను!

మృణాళిని ఆగ్రహంతో ఒక తిట్టు వుపయోగించింది దానితో కుముదకి పౌరుషం, దుఃఖం వచ్చి, చేతుల్లో ముఖం దాచుకున్నది

ఏడవనేనా ఏడుస్తావు గాని, నీ మొండితనం మానవేం?

జవాబు రాలేదు

మృణాళిని విసవిస లాడుతూ, ఇంట్లోకి వెళ్ళింది సోఫాలో కూర్చుని ఆలోచించసాగింది ఎదురుగా గోడ గడియారంలో పెద్ద ముల్లు వేగంగా కదులుతున్నది కూతురినేం చేయాలో, దాని బుద్ధి నెట్లా మార్చాలో ఏమి బోధపడటం లేదు మృణాళినికి, కుముద తనకి "పెద్ద తలనెప్పిగా తయారయిందిమధ్య

వీధి తలుపు ఎవరో తడుతున్నారు

'కుముదా! వెళ్ళి తలుపు తియ్యి!'

కుముద లేచి వెళ్ళగానే, మృణాళిని గబాల్న లేచింది గబగబా వెళ్ళి, ఇందాక కుముద కూర్చున్న కిటికీ తలుపులు నాలుగూ వేసేసి, గడియలు బిగించి వేసింది

అమ్మా! మావయొచ్చాడే చెప్పింది కుముద.

అంతలో శ్రీహరిరావు సంచీతో వచ్చి, అక్కయ్యని పలకరించాడు

బావున్నావా, తమ్ముడూ? మరదలు, పిల్లలు కులాసేనా?

కాస్సేపు తమ కుటుంబ విశేషాలు, కబుర్లు చెప్పకున్నారు

"బావేడి? ఆఫీసు కెళ్ళాడా?"

వూ "

నువ్వేమిటిలా అయిపోయేవు, అక్కయ్యా? మొహంలో మునుపటి వుత్సాహం లేదేమిటి? ఒంట్లో బాగో లేదా? అలా అయితే నాకెందుకు వుత్తరం రాయలేదు?' ఆరాటంతో అన్నాడు శ్రీహరిరావు

మృణాళిని నిట్టూర్చింది

ఒంట్లో ఎందుకు బాగో లేదురా? బాగానే వుంది! ' అంది నెమ్మదిగ

'వూ మరయితే? అలా కన్పిస్తున్నావేమిటి?


"ఎలా కన్పిస్తున్నారా?

'చాలా డల్‌గా ఏదో నిరుత్సాహంగా

మృణాళిని తమ్ముడిని దగ్గరగా పిలిచింది.

శ్రీహరి! ఇదిగో! కుముదే నాకు ఒక తలనెప్పి, రోగం అయిందిరా!' అన్నది దిగులుతో

అదేమిటక్కయ్యా? కుముదేం చేసింది?' అంటూ శ్రీహరిరావు ఆలోచించాడు " అది నీ కిష్టంలేని పనేదయినా చేస్తోందా? "




అవున్రా శ్రీహరి! కుముద కేదో వెర్రి పట్టిందిరా!

ఏం వెర్రో? కొంపదీసి ప్రేమ వెర్రి కాదు గద?

సరిగ్గా పోల్చావురా! అదే అదే

శ్రీహరిరావు కుముద దగ్గరి కెళ్ళి నవ్వుతూ అడిగాడు : "ఏఁవే? నీకు ప్రేమ పిచ్చెత్తిందిట? మీ అమ్మ గోల పెడుతోంది ?'

కుముద నవ్వేసింది ఆ మాటకి

ఆ సాయంత్రం మృణాళిని భర్త చక్రధరం ఆఫీసు నించి రాగానే, అంతా కల్సి సినిమాకి వెళ్ళారు అది పాత తెలుగు సినిమా కథ బావుంది పాటలు బావున్నాయి దర్శకత్వం బాగా చేశాడాయన మృణాళిని ఒక దృశ్యంలో, ఒక పాత్రని తమ్ముడికి చూపించింది ప్రేక్షకులా పాత్ర నటనకి నవ్వుతున్నారు శ్రీహరిరావు నవ్వి,

ఏంటక్కయ్యా ఏదో చెబుతున్నావు? అడిగాడు

ఎలా వుందా పాత్ర?'

నవ్వొస్తోంది!"

మృణాళిని తమ్ముడికి దగ్గరగా జరిగింది అతడి చెవిలో మెల్లిగా చెప్పింది అయిదు నిముషాల సేపూ వింటూ శ్రీహరిరావు విస్తుపోయాడు

నిజంగా? అన్నాడు ఆ మాట చాలా సార్లు అన్నాడు

అదేవిటే? మన కుముదకి మతిపోయిందా?' అన్నాడు ఆశ్చర్యపోతూ

'ఆఁ దాని బుర్ర పూర్తిగ పాడైపోయిందిరా! అదే నాకిప్పుడు చాలా బాధగ వుంది!' ఎక్కడేనా ఇలాంటివి మనం ఎరుగుదువా? ఈ వెర్రి కుట్టి కెంత మతిలేకపోతే, అలాంటి మనిషిని యిష్టపడుతుంది?"

శ్రీహరిరావు ఏమీ మాట్లాడలేక పోయాడు చాలా సేపు

'బావకి తెలుసా? అడిగాడు తర్వాత

"ఇదలా ఆ కిటికీ దగ్గర చస్తోంటే తెలియదా? ఇది బొత్తిగా తెగించి పోయిందిరా! ఆ మనిషినే కట్టుకొంటుందిట!"

'అసలు అసలు వాళ్ళిద్దరికీ పరిచయం ఎలా?'

"పరిచయం అవటం ఏమిటి? ఇదీ మధ్య ఇక్కడదే పనిగా వదలకుండా వుంటే, మొదట ఏమిటో అనుకొన్నాన్నేను వూసుపోక అక్కడ కూర్చుందనుకున్నా! తరవాత్తర్వాత బోధ పడింది దీని కళ్ళు ఎటున్నాయో? దీని బుర్రా, మనసూ ఎటు వున్నవో?! చెబితే వినడం లేదు నేనే అబద్ధం చెప్పేనంటుంది!! అట్లా కూర్చుని, ఆ మనిషి ఎప్పుడేం చేస్తున్నాడో చూస్తోంటుంది దీనికి నచ్చేట్ట! చూడు! ఆ మనిషి మాటలిష్టం! పాటలిష్టంట!! బావున్నదా? ఆ మనిషినే పెళ్ళి చేసుకొంటుందిట!!"

కుముదనంతా అడిగాడు శ్రీహరిరావు

'వూఁ .' అంది కుముద

"అతణ్ణే పెళ్ళి చేసుకొంటావా?"

"వూఁ.. '

'ఏం సుఖపడతావు?'

అది నా స్వవిషయం!

'ఎవరయినా చూసినా, విన్నా హర్షించరు' చాలా యిదిగా విమర్శిస్తారు' వేళాకోళం చేస్తారు' పిచ్చిదంటారు నిన్ను' .

"అమ్మ అభిప్రాయంతో నేను ఏకీభవించలేను, మావయ్యా!

అంటే?

నా హృదయం చెబుతోంది

ఏమని?

అతను మీరనుకొన్నలాంటి మనిషి కాడని

శ్రీహరిరావు ఈ మాటని అక్కతో చెప్పాడు

దాని మొహం' నాకు బాగా తెల్సు' అన్నది మృణాళిని

ఎట్లా తెల్సు?

వాళ్ళ తాతగారే నాతో చెప్పారు

తాతగారా? ఏం చెప్పారక్కయ్యా? నేనేదో నిన్నిలా తర్కిస్తున్నాని అనుకోకు'

" ఇది చాలా విపరీతమైన, ఎంతో సున్నితమైన విషయం" చూడు' అది ఒకలా చెబుతోంది' నువ్వు మరొకలా చెబుతున్నావు! నేనేది నమ్మేది? అతగాడి తాతగారు నీకు చెప్పారంటున్నావు? నేనాయనతో మాట్లాడతా నొక్కసారి

మృణాళిని నవ్వి, ఆయనెక్కడున్నారిప్పుడు? అంది

"ఎక్కడికెళ్ళారు? వూరికా?

స్వర్గానికి! పోయి ఆరు మాసాలవుతున్నది

అయితే ఎట్లా? వాళ్ళ మదర్ నో, ఫాదర్నో?


ఎంత వెర్రాడివిరా! ఆయనయితే పూర్వ కాలం వాడు గనక చెప్పేడు గాని, ఫాదరూ, మదరూ చెబుతార్రా? ఇలాంటివి" అందులో ఆ మనిషి అట్టా షోగ్గా తయారయితే పైన ఎవరు పోల్చుతారు? మీసం, గెడ్డం లేని వాళ్ళు చాలా మందున్నారు! బొంగురు కంఠంతో, టిప్టాప్‌గా తిరుగాడే వాళ్ళెందర్లేరు" కాకపోతే, ఇతగాడు ఆ తరహా లాగా, ఆడవేషం వేయడంతే' ఏమయినా ఆ తిప్పుకోడం ఆ నడకా ముఖ్యంగా నాకు వాళ్ళ తాత చెప్పేడు" అది విన్నదాన్ని! చూస్తూ , ఎట్లా కుముదనిచ్చేది"

శ్రీహరిరావు దీర్ఘంగా నిట్టూర్చేడు అయితే ఇప్పుడేం చేయాలి'

వాళ్ళు ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చే రారోజు శ్రీహరిరావు రెండు వారాలు ఆఫీసుకి శెలవు పెట్టాడు



# గురుపూజోత్సవం




జ్ఞానహీనుడు పశుప్రాయుడనే సంగతి అందరికి తెలుసు. ఆ జ్ఞానాన్ని ప్రసాదించే మహనీయుడు గురువు. ఆ గురువును దైవసమానునిగా భావించ వలెను. అంతేకాదు. ఆ గురువు పరబ్రహ్మ స్వరూపుడే అని మన పెద్దలు ఎన్నడో చెప్పియున్నారు. ఆ విషయం తెలిపే శ్లోకం ఇక్కడ ఇవ్వబడుతున్నది.

"గురు ర్బ్రహ్మ గురు ర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః,
గురుః సాక్షాత్ పరం బ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమః"

గురువు సృష్టికర్త అగు బ్రహ్మ స్వరూపుడు. అతడు స్థితికారకుడగు విష్ణు స్వరూపుడు. అతడు లయ కారకుడగు శివస్వరూపుడు అతడు సాక్షాత్తుగా పరబ్రహ్మ స్వరూపుడు– అని దీని అర్థం.

విశ్వవ్యాప్తి చెందిన పరమాత్మ నిర్గుణుడు. అతడు సృష్టి మున్నగు కార్యములు నిర్వర్తించునపుడు సత్వ రజస్తమో గుణముల నాశ్రయించి బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపములతో అవత రించును. గురువు ఆ త్రిమూర్తులతోను, పరమాత్మతోను సమానుడని దీనిభావం.

అందువల్ల భగవంతునియందు భక్తి ఉన్నట్లే గురువునందును భక్తి కలిగి, వినయ విధేయతలతో ప్రవర్తించ వలెను.

దైవమునుకంటె గురువునే ఎక్కువగా తలచి, తదనుగుణంగా ప్రవర్తించ వలెనని కూడా పెద్దలు చెప్పుదురు. దీనికి కారణం లేకపోలేదు. భగవంతుడు మన కంటికి కనబడడు. మాటలతో మనకు ఉపదేశించడు. సద్భావంతో భగవంతుని ధ్యానించి, మనమే ఊహించి, మంచిని గ్రహించాలి. గురువు మన ఎదుటనే ఉండి, చక్కని మాటలతో జ్ఞానోపదేశం చేసి, మంచి చెడ్డలను సులభంగా గ్రహింపజేస్తాడు.

కాలక్రమేణా గురుభక్తి తగ్గి పోయింది. "గురువు కూడా మనవంటి వాడే! కాకపోతే– మనకంటె కొంత జ్ఞానం అధికంగా ఉండవచ్చు" అనే అభిప్రాయం విద్యార్థులలో పెరుగుతున్నది. గురువును ఎదిరించే సంఘటనలు, ఆక్షేపణలు - చోటు చేసుకుంటున్నవి. అలక్ష్యభావంవల్ల గురువు చెప్పిన విద్య తలకెక్కడం అరుదుగా ఉన్నది. విద్య నభిలషించే వారికి గురువులయందు గౌరవం, భక్తి ఉన్నప్పుడే ఆయన చెప్పినది సులభంగా బోధపడుతుంది.

–బులుసు వేంకట రమణయ్య

## నీ కోసం

ఎక్కడెక్కడో వెదికీ, మంచి సంబంధం తీసుకువచ్చాడు కుముద అభిప్రాయంతో ప్రమేయం లేకుండా ముహూర్తం పెట్టారు కుముదని వత్తిడి చేసి, బలవంతంగా వివాహం జరిపించేరు పెద్దవాళ్ళనుకున్నదొకటీ, కుముదకి వయసు వచ్చింది. దాని - ప్రభావంతో ఇట్లా ప్రవర్తించింది. దానికి పెళ్ళే మందు!!

కుముద అత్తవారింటి కెళ్ళిపోయింది

★ ★ ★ ★

రెండు మూడు మాసాలు గడిచాయి

ఆ రోజు కుముదనించీ ఒక వుత్తరం వచ్చింది మృణాళినికి

అమ్మా! మీరందరు క్షేమంగా యున్నారని తలుస్తాను ఇక్కడంత క్షేమం! మా ఇంటిలో అందరు చాలా సరదాగా వుంటారు మా అత్తగారికి సినీమాలంటే చాలా ఇష్టం! మూడొంతులు ఆవిడా, నేను అన్ని సినీమాలికి వెళ్తూంటాం! ఆయన బొమ్మలు ఎంత బాగా వేస్తారనుకున్నావు? నా బొమ్మ రకరకాల ఫోజుల్లో వేశారు! ఈ సారి వచ్చేప్పుడు కొన్ని తీసుకు వచ్చి మీకు చూపిస్తాలే! ఇంకేమిటి సంగతులు? నాకు బాగా కాలక్షేపం అవుతోంది! మనింటిలో అయితే తోచేది కాదు!

ఇప్పటికుంటాను – కుముద

మృణాళిని నవ్వుకుంది

ఆ వుత్తరం భర్తకి చూపించింది మృణాళిని

అంతా చదివి, పోన్లే! అది సుఖంగా వుండడమే మనక్కావల్సింది అన్నాడు ఆయన

'అవును! దాని సుఖం కోసమే నేనూ ఆ మాట చెప్పాను' అంది మృణాళిని.

'ఏ మాట?"

అదే కుముద అప్పుడు వెర్రెత్తిపోయిన ఆ కుర్రాడు

ఆ ? ఆ కుర్రాడి కేమైందంటావు?'

వాళ్ళ తాతగారు, అతడి గురించీ నాకేదో చెప్పారన్నానుగదండీ?"

మగాడు కాదనా?"

'ఆఁ అయితే? "

'అదంతా అబద్ధం!'

"ఆఁ?!'

అవునండీ! వాళ్ళ తాత నాకేం చెప్పలేదు!"

"అయితే, ఎందుకు అలా చేశావ్?"

మరేం చెయ్యనండీ? మన స్టేటస్ ఏమిటి? ఆ కుర్రాడి స్టేటస్ ఏంటి? బొత్తిగా దినదిన గండం నూరేళ్ళాయుష్షుగా వున్నారు వాళ్ళు! గట్టిగా ఓ ఆస్తియేనా లేదాయె వాళ్ళకి! అతడేదో ఏదో చిన్న పని చేసుకుంటే, ఆ దరిద్రంతో కుముదేం సుఖపడుతుందండీ? చెప్పండి?"

మృణాళిని కుముద రాసిన వుత్తరం తన గుండెల మీద వుంచుకొని, తృప్తిగా నిద్రపోయిందా రాత్రి "నీ కోసమే అలా పలికానే! నీ కోసమే!', అనుకొంది ఆవిడ, తనలో. □